PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

DK MEDIA

approved by Govt of INDIA, TELANGANA

OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS

WE'RE HIRING REPORTERS

for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 01 సంచిక : 321 శనివారం, జూన్ 13 2026, పేజీలు - 5 వెల : 5 రూ/-

## కాకతీయ యూనివర్సిటీని

# పట్టించుకునే నాథుడేలేడు

- కామన్ మెస్‌లో పట్టపగలే కిరాణా సరకుల తరలింపు..?
- వీడియో వైరల్.. కేయూలో మరో వివాదం ..
- అధికారుల నిర్లక్ష్యంపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

కేయూ క్యాంపస్, విశాలజ్యోతి:

కాకతీయ విశ్వవిద్యాలయం కామన్ మెస్‌లో మరో వివాదాస్పద ఘటన వెలుగులోకి వచ్చింది. కామన్ మెస్ స్టోర్‌రూమ్ నుంచి కిరాణా సరకులు బయటకు తీసుకువచ్చి ద్విచక్ర వాహనంపై తరలించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం విద్యార్థుల వాట్సాప్ గ్రూపుల్లో విస్తృతంగా చక్కర్లు కొడుతూ క్యాంపస్‌లో చర్చనీయాంశంగా మారింది. వేసవి సెలవుల అనంతరం ఇటీవలే కామన్ మెస్ తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. వైరల్ అవుతున్న వీడియోలో కామన్ మెస్‌కు చెందిన కేర్‌టేకర్‌తో పాటు మరో ఇద్దరు సిబ్బంది కనిపిస్తున్నట్లు విద్యార్థులు పేర్కొంటున్నారు. స్టోర్‌రూమ్ నుంచి ఒక బ్యాగ్‌ను బయటకు తీసుకువచ్చి, ముందుగానే సిద్ధంగా ఉన్న ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు తీసుకెళ్తున్న దృశ్యాలు వీడియోలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే కామన్ మెస్‌కు సంబంధించి గతంలోనూ పలు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. స్క్రాప్‌కు పంపాల్సిన నూనె డబ్బాలు, ఇనుప సామగ్రి విక్రయించబడినట్లు, ఆ డబ్బులతో విందులు నిర్వహించారనే వార్తలు ఇటీవలే చర్చనీయాంశంగా మారాయి. ఆ ఘటనపై వివాదం సద్దుమణగకముందే ఇప్పుడు కిరాణా సరకుల తరలింపు ఆరోపణలు బయటకు రావడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.

సమాచారం ప్రకారం, కామన్ మెస్ నిర్వహణకు సంబంధించిన కొన్ని అంశాలపై గతంలో ఏర్పాటు చేసిన విచారణ కమిటీ నివేదిక ఆధారంగా సంబంధిత కేర్‌టేకర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. అయితే ఒకవైపు షోకాజ్ నోటీసులు కొనసాగుతుండగా, మరోవైపు వరుసగా కొత్త ఆరోపణలు వెలుగులోకి వస్తుండటంపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. "మెస్ సామగ్రి అక్రమ తరలింపు, స్క్రాప్ వ్యవహారాలు, వరుస ఆరోపణలు ఒకదాని వెంట ఒకటి బయటపడుతున్నా బాధ్యులపై కఠిన చర్యలు కనిపించడం లేదు. దీంతో అక్రమాలకు ప్రోత్సాహం లభిస్తున్నదనే భావన విద్యార్థుల్లో ఏర్పడుతోంది" అని విద్యార్థి సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు.

ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పటికే విశ్వవిద్యాలయ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినట్లు సమాచారం. వైరల్ వీడియోపై






సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు వెలికితీసి, అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, పరిశోధకులు, ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కాకతీయ విశ్వవిద్యాలయం వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలో వరుసగా ఇలాంటి వివాదాలు చోటుచేసుకోవడం సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## సింగరేణి కార్మికులకు గుడ్‌న్యూస్..

### త్వరలో యథావిధిగా మెడికల్ బోర్డు



హైదరాబాద్, జూన్ 12: సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. త్వరలోనే సింగరేణి మెడికల్ బోర్డును యథావిధిగా ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మెడికల్ బోర్డును పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ బోర్డులో అక్రమాలు, మధ్యవర్తిత్వానికి తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేపు(శనివారం) మంచిర్యాలలో 335 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారానికి న్యాయ నిపుణుల సలహాలతో ముందుకు సాగుతున్నామని భట్టి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో మొత్తం 2,657 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఇందులో 2,102 కారుణ్య నియామకాలు, 555 ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. కారుణ్య నియామకాల కోసం వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచినట్లు వెల్లడించారు. 40 వేల మంది సింగరేణి ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ మరణ బీమా అమలు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమాతో పాటు బోనస్ చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు. గత రెండేళ్లలో సింగరేణి కార్మికులకు రూ.1,500 కోట్ల లాభాల వాటాను పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణి ఆస్పత్రులను ఆధునికీకరిస్తున్నామని, గోదావరిఖనిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తెలంగాణ

### : మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్, జూన్ 12: తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం నాడు హెచ్ఐసీసీ నోవా టెల్‌లో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ 2026' సదస్సుకు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లాజిస్టిక్స్ రంగంలో భవిష్యత్ అవకాశాలపై సదస్సు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో కీలక రంగంగా లాజిస్టిక్స్‌ను ప్రభుత్వం గుర్తించిందన్నారు. లాజిస్టిక్స్ పాలసీ 2.0 ద్వారా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మెగా మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. బాండెడ్ వేర్ హౌజింగ్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఏఐ సైబర్ సెక్యూరిటీ మెషీన్ లెర్నింగ్ వినియోగానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తయారు చేయడంపైనా ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పిలుపునిచ్చారు.

# రేవంత్ రెడ్డికే ఫ్యూచర్ లేదు..!

## ఇంకా ఫ్యూచర్ సిటీ ఎంటీ?

### : కేటీఆర్

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికి సిట్ వేస్తుంది కదా.. ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అంశంపైన కూడా సిట్ వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో కేటీఆర్ చిట్ చాట్‌లో తన అభిప్రాయాలను వెల్లడించారు. మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు వెళ్లకుండా అడ్డుకున్న అంశంపై ఆయన స్పందించారు. బీజేపీలో ఎవరికి ఫ్రెండ్స్ ఉన్నారో మీనాక్షి నటరాజన్ అంటే ఎవరికి కోపం ఉందో



వాళ్లే కేసు గురించి ఎన్నికల కమిషన్‌కు చెప్పి ఉంటారన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న 'బ్లాక్ షీప్' (పార్టీ ద్రోహులు) ఎవరో కనుక్కోవాలి. కాంగ్రెస్ పార్టీ అంటేనే కంపు. అలాంటి కాంగ్రెస్ కంపులో ద్రోహాల పార్టీ అంశంలో మమ్మల్ని ఎందుకు లాగుతున్నారు? మీనాక్షి నటరాజన్ అంటే పడని వారే ఈ పని చేశారు. మీనాక్షి నటరాజన్‌కి తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరు వ్యతిరేకులో ప్రజలందరికీ తెలుసన్నారు. ముమ్మాటికి ఇది ఆయన కుట్రనే.. ముమ్మాటికీ ఆయన చేసిన పనినే ఇది. కాంగ్రెస్ పార్టీనే కుట్రలు చేసుకొని అందులో ప్రతిపక్షాలను ఎందుకు లాగుతున్నారో తెలుసుకోవాలి. కాంగ్రెస్ పార్టీలో పదవులు, డబ్బులకే వస్తున్నాయని షబ్బీర్ అలీ చెప్పినందుకు అభినందనలు.

### మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగం..

## మమతా బెనర్జీపై ఎఫ్ఐఆర్ నమోదు



బెంగాల్: టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదైంది. దక్షిణ కోల్‌కతాలోని నేతాజి నగర్ పోలీస్ స్టేషన్‌లో కోల్‌కతాకు చెందిన ఒక వ్యక్తి మమతపై ఫిర్యాదు చేశాడు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మమత గత మార్చిలో ధర్మత లలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకవర్గానికి వ్యతిరేకంగా, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని ఆమెపై నమోదైన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి మీరు క్షేమంగా ఉన్నారని, లేకుంటే ఒక వర్గం చేతిలో అణిచివేతకు గురయ్యే వారు అంటూ అప్పట్లో మమత వ్యాఖ్యానించినట్లు ఫిర్యాదులో వివరించారు. ఆమె వ్యాఖ్యలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు, భయం పెంపొందించేలా, ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా మమత వ్యవహరించారని ఫిర్యాదులో వివరించారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు. మే 20న ఈ ఫిర్యాదు దాఖలైంది. శుక్రవారం ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదైంది.

## చట్టం అనే ముసుగులో కేంద్రం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్

### : మంత్రి పొంగులేటి



ఖమ్మం, జూన్12: ఎస్ఐఆర్‌ఆనేది భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ద్వారా రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను కేంద్రం ఓడించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాల్సిన బాధ్యత బీఎల్ఏలదేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం కాపాడుకుంటే చాలన్నారు.

### బ్రిటీషర్లు కూడా చేయని ద్రోహం, నిధులు లేవు..

# : షాకింగ్ నిజాలు చెప్పిన సీఎం

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రజా ప్రభుత్వం ఏర్పాటై విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి వేదికగా 'విజయోత్సవ సభ' అత్యంత వైభవంగా జరిగింది. "2 ఏళ్ల నమ్మకం-అభివృద్ధి-సంక్షేమం" అనే నినాదంతో నిర్వహించిన ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేదికపై ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి సభను అధికారికంగా ప్రారంభించారు. ఈ విజయగర్జన సభలో మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లతో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు మరియు టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, సామాన్య ప్రజలు భారీ సంఖ్యలో




పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రెండేళ్ల క్రితం ఇదే రోజున ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కల్యాణ్‌లతో కలిసి రాష్ట్రాన్ని కాపాడుకుందాం, ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దా మంటూ ఇచ్చిన పిలుపును ప్రజలు నమ్మి 57 శాతం ఓట్ షేర్‌తో, 164 స్థానాల్లో కూటమికి చారిత్రాత్మక విజయాన్ని అందిం చారని గుర్తుచేశారు. ఈ తీర్పును తాము కేవలం గెలుపుగా చూడటం లేదని, రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు తమ భుజాలపై పెట్టిన బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. తాము పాలకులము కాదని, ప్రజల సేవకులముగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధ్వంసాలపై ధ్వజంతాము అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం అన్ని రంగాల్లో తీవ్ర సంక్షోభంలో మునిగిపోయిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో 'ప్రజావేదిక' కూల్చివేతతో మొదలైన గత ప్రభుత్వ విధ్వంసకర పాలన.. రాష్ట్రాన్ని రూ. 10 లక్షల కోట్ల అప్పుల్లో నెట్టేసి ముగిసిందని ధ్వజమెత్తారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



# ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా డాక్టర్ వస్కుల శ్రీనివాస్



**జనగామ జిల్లా విశాలజ్యోతి:** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని జనగామ జిల్లా జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిగా డాక్టర్ వస్కుల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ఉత్తర్వులు జారీ చేస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు. డాక్టర్ వస్కుల శ్రీనివాస్ ప్రస్తుతం జనగామ ధర్మకంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామర్స్ జూనియర్ లెక్చరర్‌గా, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్-475 రాష్ట్ర అధ్యక్షులుగా అలాగే కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. వారి సేవలను గుర్తించి విశ్వవిద్యాలయం ఈ నూతన బాధ్యతలను అప్పగించింది.

**కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ శ్రీనివాస్:**
జనగామ జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను సకాలంలో నిర్వహించడానికి, ప్రత్యేక శిబిరాల పర్యవేక్షణకు మరియు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ అవకాశం కల్పించినందుకు కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ గారికి డాక్టర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా ప్రోగ్రాం అధికారిగా నియమితులైన డాక్టర్ వస్కుల శ్రీనివాస్‌ను వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ సంఘ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి , ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -2 ప్రోగ్రామ్ ఆఫీసర్ మరిపల్ల రవిప్రసాద్ మరియు సహచర అధ్యాపకులు కలిసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

# బీజేపీ కుట్రలను క్షేత్రస్థాయిలోనే తిప్పికొట్టాలి



● వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

**హనుమకొండ, విశాలజ్యోతి:** హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమానికి శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బూత్ స్థాయి నాయకులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ దేశంలో వరుసగా నాలుగోసారి కేంద్రంలో అధికారాన్ని నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో బీజేపీ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తోందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రజల తీర్పుతో గెలిచే పరిస్థితి లేకపోతే, ఓటర్ల జాబితాల ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలనే బీజేపీ కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి బూత్ అధ్యక్షుడు, ప్రతి బి ఎల్ ఏ అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పేరుతో అనేక ప్రాంతాల్లో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఓటు వేశాం కదా అనే నిర్లక్ష్యం ప్రమాదకరమని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలి" అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ కడియం కావ్య రూపొందించిన "బూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్"ను ఆవిష్కరించి బి ఎల్ ఏలు , డివిజన్ ఇన్‌చార్జ్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజు సారయ్య, వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్, టీపీసీసీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నాగ సీతారాములు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, డీసీసీ అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షులు మహ్మద్ అయూబ్, ఏనుమాముల మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ప్రియాంక అనిల్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగళి వెంకటరాం నరసింహారెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు దేవేందర్ రావు, మున్సిపల్ ఛైర్మన్ సారంగపాణి, వివిధ పీఏసీఎస్ ఛైర్మన్లు, మండల, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మండల మహిళా అధ్యక్షులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత నౌకలపై దాడి చేసింది ఇరాన్.. డ్రోన్ల దాడిని ఖండించిన డొనాల్డ్ ట్రంప్



హోర్ముజ్ జలసంధి వద్ద భారత నౌకలపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడి ఇరాన్ పనే అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. భారత నౌకలపై ఇరాన్ డ్రోన్లతో దాడి చేసిందని, ఈ దాడి ఆమోదయోగ్యం కాదని ట్రంప్ అన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ట్రూత్ వేదికగా శుక్రవారం స్పందించారు. ఇంతవరకు భారత నౌకలపై దాడి చేసింది అమెరికానే అని ప్రచారం జరిగింది. దీనిపై ఇటు అమెరికా, అటు ఇరాన్ అధికారికంగా స్పందించలేదు. కానీ, తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. గత రాత్రి భారత నౌకపై జరిగిన ఈ దాడికి కారణం ఇరాన్ అన్నారు. ఇరాన్ డ్రోన్లతో దాడి చేసిందని, ఈ దాడిని ట్రంప్ ఖండించారు. మరోవైపు అమెరికాతో ఒప్పందం కుదిరిందని ఇరాన్ తప్పుడు ప్రచారం చేస్తోందని ట్రంప్ విమర్శించారు. ఈ విషయంలో ఇరాన్ తన వైఖరి మార్చుకోవాలని సూచించారు. భారత వాణిజ్య నౌకలపై జరిగిన దాడిలో 21 మందిని సహాయక బృందాలు రక్షించగా, ముగ్గురు మరణించారు. రెండుసార్లు భారత నౌకలపై దాడి జరిగింది. ఈ దాడికి కారణం అమెరికానే అని భావించిన భారత ప్రభుత్వం అమెరికా రాయబారికి సమన్లు జారీ చేసింది. అది కూడా రెండుసార్లు సమన్లు ఇచ్చింది. ఇదే సమయంలో ట్రంప్ స్పందించడం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఇరాన్, అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై అమెరికా దాడి చేస్తోంది. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడి చేస్తోంది. హోర్ముజ్ జలసంధి వద్ద చిక్కుకుపోయిన నౌకలపై జూన్ 8న తొలిసారి దాడి జరిగింది. ఆ తర్వాత గురువారం మరోసారి దాడి జరిగింది. ఈ దాడులు అమెరికానే చేసిందనే ప్రచారం మొదలైంది.



● తొర్రూరు డివిజన్ కేంద్రంలో టీజేఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**తొర్రూరు, విశాలజ్యోతి:** తొర్రూరు డివిజన్ కేంద్రంలో శుక్రవారం స్థానిక విశ్రాంతి భవనంలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ ( టీజేఏ) సభ్యత నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొని సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇండ్ల స్థలాలను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే అందజెయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల సంక్షేమ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మహంకాళి వెంకటేశ్వర్లు, మనోహర స్వామి, తండ రవి పంతం విజయేందర్,, పున్నం సారయ్య పొడకంటి శేఖర్,వేర్పుల మహేందర్, మహమ్మద్ బషీర్, మదెల సురేష్, మంగళపెల్లి నాగరాజు, గాదె కృష్ణ, వెలిశాల శ్యామ్, ధర్మారపు యాకయ్య. తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఎంపీడీవో, ఎంపీఓ



**తొర్రూరు రూరల్, విశాలజ్యోతి:** నరసింహులపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏసీబీ అధికారులు రైడ్ చేసి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన ఎంపీడీవో రాధిక, ఎంపీఓ యాకయ్య. హైదరాబాద్ కి చెందిన ఒక వ్యక్తి 4 ఎకరాల భూమి నరసింహుల పేట మండలం పడమటి గ్రామంలో కొనుగోలు చేశాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారైన అతడు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోగా భూ వివాదం కారణంగా పంచాయతీ సెక్రటరీ తాత్కాలికంగా నిలిపివేశారు. ఇట్టి వివాదాన్ని పరిష్కరిస్తామని చెప్పి ఎంపీడీవో రాధిక గతంలో సదరు వ్యక్తి నుండి 30000 లంచం తీసుకొని పనిచేయకపోవడంతో బాధితుడు మరోసారి వారిని అడగగా మళ్లీ కొంత డబ్బు డిమాండ్ చేయడంతో బాధితుడు వరంగల్ లోని ఎసిబి కార్యాలయాన్ని సంప్రదించారు. ఒప్పందం ప్రకారం ఈ రోజు ఎంపీడీవోకు 20000, ఎంపీఓ 25000 కార్యాలయంలో డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎంపీడీవో రాధికకు సంబంధించిన నగదు వ్యవహారాల్లో ఎంపీడీవో కుమారుడు నాగార్జున ప్రమేయం ఉండడంతో అతన్ని కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇదిలా ఉండగా ఎంపీడీవో రాధిక ఏసీబీ అధికారులకు లంచం తీసుకుంటూ పట్టబడడంతో నరసింహులపేట మండల కేంద్రానికి చెందిన కొందరు ప్రజలు బాణాసంచి సంబరాలు చేసుకోవడం గమనార్హం. వేల రూపాయలు జీతాలు వచ్చినా కూడా వారి ఉద్యోగ ధర్మం నిర్వర్తించడానికి ప్రజల నుండి లంచాలు తీసుకోవడం ఏంటని స్థానిక ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

# చేనేత కార్మికుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా



● మీ ఇంటి బిడ్డను. చేనేత కార్మికులు ఆందోళన చెందవద్దు
● రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**వరంగల్, విశాలజ్యోతి:** వరంగల్ కొత్తవాడలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద చేనేత సహకార సంఘాల కార్మికులు చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొని, వారి దీక్షను విరమింపజేసిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ. ఈ సందర్భంగా చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్లను తెలుసుకుని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని మంత్రి సురేఖ గారు హామీ ఇచ్చారు. చేనేత రంగంపై ఆధారపడిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందనే భరోసా మంత్రి కొండా సురేఖ గారు కల్పించారు. త్వరలోనే చేనేత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తగిన పరిష్కారం దిశగా చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గారు తెలియజేశారు.

# యథావిధిగా సింగరేణి మెడికల్ బోర్డు



● అత్యంత పారదర్శకంగా వివాదరహితంగా నిర్వహించాలి
● అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు చేపట్టాలి
● సింగరేణి యాజమాన్యానికి ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం
● నేడు మంచిర్యాలలో 335 మంది వారసులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు

**భద్రాద్రి కొత్తగూడెం(విశాలజ్యోతి):** సింగరేణిలో వివిధ కారణాలతో కొద్ది కాలంగా నిలిచిపోయిన మెడికల్ బోర్డును అతి త్వరలో తిరిగి ప్రారంభం కానున్నది. ఇప్పటికే సింగరేణి యాజమాన్యానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం సింగరేణి కంపెనీపై సమావేశం జరిగింది. సింగరేణి కార్మికుల సంక్షేమం వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెడికల్ బోర్డు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిష్పాక్షికంగా వివాదరహితంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి సూచించడం జరిగింది. సింగరేణి అభివృద్ధిపై ఇటీవల కోల్ బెల్ట్ ప్రాంత శాసన సభ్యులు, మంత్రులతో నిర్వహించిన సమావేశం సందర్భంగా మెడికల్ బోర్డు అంశాన్ని తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఆ సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి కార్మికుల ప్రయోజనాలను కాపాడే దిశగా చర్యలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొనడం జరిగింది. మెడికల్ బోర్డు ప్రక్రియ ద్వారా నిజంగా అర్హులైన ఉద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని తద్వారా వారి వారసులకు కారుణ్య నియామకాల రూపంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు అవకతవకలు మధ్యవర్తిత్వం లేదా మోసాలకు తావులేకుండా కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేయాలని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం విషయంలో ప్రజా ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని మెడికల్ బోర్డు ప్రక్రియపై పూర్తి విశ్వాసం ఉంచి యాజమాన్యానికి సహకరించాలని కార్మికులకు సూచించారు. ఇటీవల కాలం వరకు కారుణ్య నియామకాలు డిపెండెంట్ ఉద్యోగాలకు అర్హత సాధించిన 335 మంది వారసులకు మంచిర్యాలలో శనివారం జరిగే కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలను అందజేయనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలియజేశారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. సింగరేణిలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న మారుపేర్ల అంశం తమ దృష్టిలో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ అంశాన్ని పరిష్కరించేందుకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నట్లు ఇందులో భాగంగానే ఈ అంశంపై న్యాయ పరమైన సలహా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నిబంధనల మేరకు న్యాయ సలహా ప్రకారం సానుకూలంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ సింగరేణి...ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత సింగరేణిలో 2,657 పోస్టులను భర్తీ చేశామన్నారు. వీటిలో 555 ఎక్స్‌టర్నల్ పోస్టులు ఉండగా 2,102 కారుణ్య నియామక ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీని కూడా ఆన్లైన్ పద్ధతిలో చేపట్టి వివాద రహితంగా అర్హులందరికీ ఉద్యోగాలు కల్పించామన్నారు. కారుణ్య నియామకాల కోసం ఉన్న గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచడం ద్వారా మరింత మంది అర్హులకు అవకాశం కల్పించామని తెలిపారు. ఇప్పటికే 200 మంది లబ్ధి పొందారని వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా సింగరేణిలో పనిచేస్తున్న 40 వేల మంది ఉద్యోగులకు భరోసా కల్పించేలా రూ. 1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామని తెలిపారు. ఇదే కాకుండా బ్యాంకులతో సంప్రదింపులు జరిపి ఇటీవలే సింగరేణి ఉద్యోగుల కోసం రూ. 10 లక్షల ఉచిత సహజ బీమా సదుపాయాన్ని కూడా కల్పించామన్నారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించామన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా కార్మికులకు లాభాల వాటాను చెల్లించామని తెలియజేశారు. గత రెండేళ్లలో రూ. 1500 కోట్లను లాభాల వాటా రూపేనా చెల్లించినట్లు వెల్లడించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్సు చెల్లిస్తున్నామని, 2023-24లో ఒక్కొక్కరికీ రూ. 5,000 చొప్పున, 2024-25లో రూ. 5,500 చొప్పున లాభాల బోనస్సు పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణిలో ప్రతీ ఉద్యోగికి అత్యాధునిక వైద్య సేవలు అందించే లక్ష్యంతో అన్ని ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణ చేసేలా చర్యలు తీసుకోవడమే కాకుండా గోదావరిఖని లో క్యాథ్ ల్యాబ్ను ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగులు, వారి తల్లి దండ్రులు, డిపెండెంట్ పిల్లల వైద్య సేవల కోసం ఏటా రూ. 300 కోట్లకు పైగా వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా సింగరేణి కార్మికుల కష్టాలు, సమస్యలను ప్రత్యక్షంగా చూసినట్లు పేర్కొన్నారు. అందువల్ల సింగరేణి కార్మికుల పట్ల తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, వారి సంక్షేమం, ఉద్యోగ భద్రత వారి కుటుంబాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా సింగరేణిని బహుముఖంగా విస్తరించేందుకు కొత్త బొగ్గు బ్లాక్లు సాధించేందుకు తద్వారా ఉద్యోగుల వారసులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయన్నారు. ఒడిశా నైనీ బ్లాక్ అనుమతులతోపాటు బొగ్గు ఉత్పత్తికి ప్రజా ప్రభుత్వంలో తీసుకున్న ప్రత్యేక చొరవను గుర్తుచేశారు.

రానున్న రోజుల్లో ఇతర రాష్ట్రాల్లోనూ సింగరేణిని విస్తరించే దిశగాతాము ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

అయితే పోటీ మార్కెట్లో సింగరేణిని నిల దొక్కుకోవాలంటే ఉత్పత్తి ఉత్పాదకత పెరగాలని ఇందుకోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# బీఎల్ఏలు చురుకైన పాత్ర పోషించాలి




● టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

**ఖమ్మం జిల్లా, విశాలజ్యోతి:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ వారీగా బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన బీఎల్ఏల శిక్షణ కార్యక్రమం నేడు ఖమ్మం పట్టణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర బీఎల్ఏ శిక్షణ సమన్వయకర్త బండి సుధాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బీఎల్ఏలకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా బండి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితాలను పారదర్శకంగా, ఖచ్చితంగా మరియు నవీకరించిన విధంగా ఉంచేందుకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏలు బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓలు) సమన్వయం చేసుకుంటూ కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల వివరాల సవరణ వంటి అంశాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరిని గుర్తించి ఓటరు జాబితాలో నమోదు చేయడం, ఏ ఒక్క నిజమైన ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా చూడడం బీఎల్ఏల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం డీసీసీ అధ్యక్షులు శ్రీ నూతి సత్యనారాయణ గౌడ్, ఖమ్మం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దీపక్ చౌదరి, సుడా ఛైర్మన్ శ్రీ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బీఎల్ఏలు పాల్గొన్నారు.

## ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సేవల్లో అంతరాయం..మిలియన్లకొద్దీ యూజర్ల ఫిర్యాదులు




సోషల్ మీడియా యాప్స్ అయిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఇండియా సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో వీటి సేవలు నిలిచిపోయాయి. యూజర్లకు అనేక ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఫీడ్ లోడ్ కావడం లేదు. దీంతో చాలా దేశాల్లోని యూజర్లు మెటా సంస్థకు ఫిర్యాదు చేస్తున్నారు. ఇండియాతోపాటు యూఎస్, కెనడా, ఆస్ట్రేలియా, ఫిలిప్పైన్స్, యూకే వంటి పలు దేశాల్లో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ఫీడ్ లోడ్ కావడం లేదు. యూజర్లకు కంటెంట్ రిఫ్రెష్ అవ్వడం లేదు. భారత కాలమానం ప్రకారం సాయంత్రం ఏడు గంటల నుంచి ఈ రకమైన ఇబ్బంది తలెత్తిందని యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అనేక దేశాల్లో వెబ్‌లో, మొబైల్‌లో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీలు రావడం లేదని పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని పలు ఆన్‌లైన్, సోషల్ మీడియా ట్రాకింగ్ సైట్లు కూడా ధృవీకరించాయి. కొందరు యూజర్లు లాగిన సమస్యల్ని కూడా ఎదుర్కొంటున్నారు. కంటెంట్ క్రియేటర్లు చాలా ఇబ్బందులు ఈ పరిణామంపై చిరాకు పడుతున్నారు. ఎక్స్ సహా ఇతర ప్లాట్‌ఫామ్స్ వేదికగా తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. హ్యాష్‌ట్యాగ్‌లతో సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. అయితే, ఈ అంశంపై మెటా ఇప్పటివరకు స్పందించలేదు. దీంతో మెటా ఎప్పుడు ఈ సమస్యను పరిష్కరిస్తుందా అని యూజర్లు ఎదురుచూస్తున్నారు. డిజిటల్ యుగంలో యూజర్లు సోషల్ మీడియా వాడకుండా నిమిషాలు కూడా ఉండలేని పరిస్థితి ఉంది. అలాంటిది ప్రపంచవ్యాప్తంగా ఈ పరిస్థితి ఎదురవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ భూముల వేలంపాటను అడ్డుకుంటాం



● బీజేపీ రాష్ట్ర నాయకులు రావు పద్మారెడ్డి హెచ్చరిక

**హనుమకొండ, విశాలజ్యోతి:** వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ( కూడా )పరిధిలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూములను, ప్లాట్లను వేలం వేయాలని చూస్తే బీజేపీ ఆధ్వర్యంలో తీవ్రంగా అడ్డుకుంటామని బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీమతి రావు పద్మ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల 'కూడా' విడుదల చేసిన వేలం నోటిఫికేషన్‌లో హనుమకొండ బాలసముద్రంలోని ప్రైమ్ కమర్షియల్ ప్లాట్లను వేలం వేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేయడంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి గారు మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజల అవసరాల కోసం, ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, లేదా ఇతర ప్రజా ప్రయోజనార్థం ఉపయోగపడే భూములను మిగల్చకుండా, కేవలం ఇప్పటి అవసరాల కోసం ఇలా భూములను తెగనమ్మడం బాధ్యతారాహిత్యమన్నారు. ప్రభుత్వం కేవలం ఆదాయమే పరమావధిగా భావించి ప్రజల ఆస్తులను అమ్మేయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి ఆదాయం కావాలనుకుంటే ఇతర వనరులను, ప్రత్యామ్నాయ మార్గాలను వాడుకోవాలే తప్ప, వరంగల్ నగర నడిబొడ్డున ఉన్న విలువైన భూములను వేలం వేయడం సరి కాదన్నారు. వెంటనే ఈ వేలం ప్రక్రియను నిలిపివేయాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని శ్రీమతి రావు పద్మ రెడ్డి హెచ్చరించారు.

## ఘనంగా మనబడి మన పండగ



**గురజాల, విశాలజ్యోతి:** గురజాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మనబడి మన పండగ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు ఇందులో భాగంగా ఎంఈఓ డాక్టర్ ఆకుల సత్యనారాయణ విద్యార్థిని విద్యార్థులకు స్వాగతం పలుకుతూ వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల వాతావరణం అర్థమయ్యేలాగా కొత్త విద్యార్థికి ఒక తోడుగా లేదా మార్గదర్శక పాత విద్యార్థిని బట్టి స్టూడెంట్ గా కేటాయించారు. పాఠశాల ప్రాంగణం తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు సౌకర్యాలు అన్ని సిద్ధం చేసి పండుగ వాతావరణం కల్పించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సర్వీసుపై సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకం బోయినపల్లి వినోద్ కుమార్



**హైదరాబాద్ :** సుప్రీంకోర్టు ( Supreme Court ) మానవాళికి చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ( Boinapally Vinod Kumar ) అన్నారు. దేశంలో ఉన్న ప్రతి మహిళ సర్వీసు ( Women Service)ను నెలకు 30 వేలుగా నిర్ధారించడం అభినంద నీయమని అన్నారు.దేశంలో సుప్రీంకోర్టు తీర్పులు పార్లమెంట్ చట్టాలతో సమానమని పేర్కొన్నారు.మహిళలు జాతి నిర్మాతలు అని పేర్కొనడంతో మహిళలకు సమాజంలో విలువ పెరుగు తుందని, సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని వెల్లడించారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు లలితా రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమా మాట్లాడుతూ సమాజంలో మహిళల పనికి ఇప్పటి వరకు గుర్తింపు రాలేదని,గృహిణీపై పురుషులు ఆధారపడి జీవిస్తున్నారని వివరించారు. సుప్రీంకోర్టు మహిళలను గౌరవిస్తూ సంచలన తీర్పు ఇచ్చిందని అన్నారు.మహిళలను యంత్రాలుగా చూసే సమాజంలో సుప్రీం కోర్టు తీర్పుతో మహిళలకు గుర్తింపు వచ్చిందని తెలిపారు.

# బాధిత బాలికకు మెరుగైన వైద్యం అందించాలి




● రజక వృతిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య

**మహబూబాబాద్, విశాలజ్యోతి:** ఖమ్మం జిల్లాకు చెందిన మైనర్ బాలిక అత్యాచారానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలిక కుటుంబాన్ని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాయకులు పరామర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా రజక వృతిదారుల సంఘం కార్యదర్శి పున్నం సారయ్య మాట్లాడుతూ...బాలికకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనకు బాధ్యుడైన నిందితుడిని వెంటనే రిమాండ్‌కు పంపించి, పోక్సో చట్టంతో పాటు హత్యాయత్నం/హత్య కేసులు నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత బాలిక భవిష్యత్ వైద్యం, పునరావాసం కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు రజక వృత్తిదారుల సంఘం తమ ఆందోళనలను కొనసాగిస్తాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# సీఎంను కలిసేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరిన సర్పంచులు



**హైదరాబాద్ :** రాష్ట్రంలో మాజీ సర్పంచులు చేపట్టిన పనులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల విడుదల కోసం తెలంగాణ సర్పంచుల ( Sarpanches ) సంఘం నాయకులు డీజీపీ ఆనంద్ ( DGP Anand ) కు వినతి పత్రం సమర్పించారు. తమను సీఎంను కలిసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లాలో మాజీ సర్పంచులను, సర్పంచులు సీఎంను కలువకుండా ముందస్తు అరెస్టులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత 31 నెలలుగా మాజీ సర్పంచుల బిల్లులు చెల్లించడం లేదని ఆరోపించారు. దీంతో మాజీ సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. బిల్లులు ఇవ్వాలని ఏ కార్యక్రమాలు చేసినా ముందస్తు అరెస్టులు చేస్తున్నారని, ముఖ్యమంత్రిని కలువకుండా అరెస్టు చేస్తున్నారని వాపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కల్పిస్తే తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, సర్పంచుల సంఘం కార్యదర్శి కేశబోయిన మల్లయ్య యాదవ్, వై అరవింద్ రెడ్డి, సముద్రాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆస్తుల రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం



**చండూరు, జూన్ 12 :** మున్సిపాలిటీకి చెందిన ప్రజా ఆస్తులను కాపాడుకోవడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం అన్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణ చైతన్య వెంచర్‌కు సంబంధించిన లేఅవుట్ ఆమోదం సమయంలో అమలులో ఉన్న నిబంధనల ప్రకారం, ప్రజా ప్రయోజనాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం మొత్తం విస్తీర్ణంలో 10% భూమిని మున్సిపాలిటీకి కేటాయించడం జరిగిందన్నారు. ఈ మేరకు 5,042 గజాల భూమి చండూరు మున్సిపాలిటీకి అప్పగించారని తెలిపారు. అయితే కాలక్రమేణా మున్సిపాలిటీకి చెందిన ఈ భూమిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి తదనంతరం క్రయవిక్రయాలకు పాల్పడినట్లు గుర్తించబడిందని, మున్సిపాలిటీ ఆస్తిగా ఉన్న భూమిని వ్యక్తిగత ఆస్తిగా చూపిస్తూ విక్రయాలు చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చండూరు మున్సిపాలిటీ అధికారులు సంబంధిత భూమికి సంబంధించిన రికార్డులు, లేఅవుట్ పత్రాలు, ఇతర ఆధారాలను పరిశీలించి, శుక్రవారం అక్రమ ఆక్రమణలను తొలగించి, సంబంధిత భూమినీ మున్సిపాలిటీ ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలో భవిష్యత్‌లో మరలా ఎటువంటి అక్రమ ఆక్రమణలు, అనధికారిక క్రయవిక్రయాలు జరగకుండా ఉండేందుకు ఆ స్థలానికి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయబడింది. అదేవిధంగా ఇది చండూరు మున్సిపాలిటీకి చెందిన ఆస్తి అని స్పష్టంగా తెలియజేస్తూ నేమ్ బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ చర్యల ద్వారా మున్సిపాలిటీ ఆస్తులను పరిరక్షించడం, ప్రజా ప్రయోజనాలను కాపాడడం, ప్రభుత్వ భూములపై అక్రమ కార్యకలాపాలను నిరోధించడం లక్ష్యంగా చర్యలు చేపట్టామని, మున్సిపాలిటీకి చెందిన ప్రజా ఆస్తుల రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. కావున ఇటువంటి భూములపై ఎవరైనా అనధికారికంగా ఆక్రమణలు చేయడం, క్రయవిక్రయాలు నిర్వహించడం లేదా మున్సిపాలిటీ హక్కులకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# శిథిలావస్థలో సింగరేణి సూపర్ బజార్ల భవనాలు.!



● ఫర్నిచర్‌కు చెదలు.. ఐరన్ వస్తువులకు తుప్పు
● పట్టించుకోని అధికారులు

**(ఏ.ప్రభాకర్ రెడ్డి) భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** ఒకప్పుడు సింగరేణి సూపర్ బజార్లు కార్మికులు ఉద్యోగులతో కళకళలాడుతుండేవి కానీ నేడు అవి వెలవెలబోతున్న పరిస్థితి నెలకొంది. యాజమాన్యం పర్యవేక్షణ లేని కారణంగానే సూపర్ బజార్లు అభివృద్ధిలో ముందుకు పోవడం లేదని కార్మిక సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. గతంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా సూపర్ బజార్లను ఏర్పాటు చేశారు. కొత్తగూడెంతో పాటు మణుగూరు, ఇల్లందు, బెల్లంపల్లి, మందమర్రి, భూపాలపల్లి, రామగుండం వంటి బొగ్గు గనుల ప్రాంతాలలో సూపర్ బజార్లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వీటి ద్వారా సింగరేణి ఉద్యోగులకు కార్మికులకు స్థానికులకు నాణ్యమైన నిత్యావసర సరుకులతో పాటు ఇతర వస్తువులను సబ్సిడీ ధరలకు అందించేవారు. అయితే కాలక్రమేన కొన్ని సూపర్ బజార్లు కళ తప్పి మూతపడుతూ వస్తున్నాయి. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సూపర్ బజార్లు కొన్ని ఇప్పటికే మూతపడినట్లుగా ఆయా యూనియన్ నాయకులు ఆరోపిస్తున్నారు.

**మూతపడి శిథిలావస్థకు చేరుకున్న రామవరం సూపర్ బజార్..**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం ఏరియాలో గతంలో ఏర్పాటు చేసిన సూపర్ బజార్ మూతపడి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. సూపర్ బజార్ కు ఉన్న కర్ర ఫర్నిచర్ కు చెదల పట్టి ఐరన్ వస్తువులు తుప్పు పట్టి దర్శనమిస్తున్నాయి. ఒకప్పుడు కార్మికుల ఉద్యోగులతో కిటకిటలాడిన రామవరం సూపర్ బజార్ మూతపడి ఏండ్లు గడిచిపోతున్న యాజమాన్యం మాత్రం పట్టించుకోవడంలేదని కొందరు మాజీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థకు చేరిన సూపర్ బజారును పూర్తిగా తొలగించి అదే ప్రాంతంలో కొత్త భవనాన్ని ఏర్పాటు చేసి కార్మికులకు ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకురావాలని కొందరు యూనియన్ నాయకులు పలుమార్లు సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేసిన ఫలితం లేకుండా పోయింది. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు సైతం మూతపడిన సూపర్ బజార్లను తెరిపించి అందుబాటులోకి తీసుకురావాలని కూడా యాజమాన్యానికి విన్నతులు అందించడం జరిగింది. అయినప్పటికీ యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో సింగరేణి సూపర్ బజార్ ఆస్తులు శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతున్నాయి.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సూపర్ బజార్ల అభివృద్ధికి చర్యలు చేపట్టి ఆదాయాన్ని సమకూర్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**సూపర్ బజార్లను అభివృద్ధిలోకి తీసుకురావాలి...**

సింగరేణి వ్యాప్తంగా ఉన్న సూపర్ బజార్లను అభివృద్ధిలోకి తీసుకువచ్చే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సింగరేణి కార్మిక సంఘమైన సిఐటియు బ్రాంచ్ సెక్రెటరీ విజయగిరి శ్రీనివాస్ అన్నారు.రామవరం ప్రాంతంలో శిదిలావస్థలో ఉన్న సింగరేణి సూపర్ బజారుకు మరమ్మతులు నిర్వహించడం లేదా కొత్త భవన సముదాయాన్ని ఏర్పాటు చేసి కార్మికులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా భజన మందిర్ రహదారి పక్కన కూడా మూతపడ్డ సూపర్ బజార్లను తెరిపించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ గది భయం భయం!



● పట్టించుకోని అధికారులు
● కొత్త నిర్మాణ పనులు అడ్డుకుంటున్న ప్రైవేటు వ్యక్తులు
● ఆరుబయటే విలువైన విద్యుత్ సామాగ్రి
● చోరీకి గురవుతున్న నిర్లక్ష్యం వీడని అధికారులు

**(ఏ.ప్రభాకర్ రెడ్డి) భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన 12(విశాల జ్యోతి):** నిత్యం విద్యుత్ సరఫరా అందిస్తూ ప్రజాసేవలో నిమగ్నమైన విద్యుత్ శాఖ సిబ్బంది అవస్థలు వర్ణాతీతంగా మారాయి. సబ్ స్టేషన్ గది శిథిలావస్థకు చేరి పెచ్చులు పెచ్చులు ఊడిపోతున్న అధికారులు పట్టించుకోని దారుణం పరిస్థితి నెలకొంది. శిథిలావస్థ గదిలోనే సిబ్బంది భయభయంగా తమ ప్రాణాలను అరచేతుల పెట్టుకొని విధులు నిర్వహిస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే సిబ్బంది పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. ఎండకు ఎండి వానకు తడిసి చలికి వణుకుతూ ఇబ్బందులలో విధులు నిర్వహిస్తున్న తీరు ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియాలో గల 33/11 కె.వి సబ్ స్టేషన్ పరిస్థితి అధ్వానంగా మారింది. చుంచుపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మూడు ఫీడర్లు ఉన్నాయి. ఇక్కడి నుండి వివిధ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేస్తారు. పాల్వంచ, సీతారామ పట్నం నుంచి నేరుగా వచ్చిన విద్యుత్తును ఇక్కడ నుండి మూడు ఫీడర్ల ద్వారా చుంచుపల్లి, బస్టాండ్, హౌసింగ్ బోర్డ్ ప్రాంతాల ప్రజలకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. 1998లో ఈ ప్రాంతంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి చిన్న గదిని నిర్మించడం జరిగింది. ఈ గదిలో మూడు షిఫ్ట్ లకు సంబంధించిన సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్న కొద్ది సబ్ స్టేషన్ పరిస్థితి అధ్వానంగా మారింది. గది చిన్నది కావడం సబ్ స్టేషన్ పనులు విస్తరించడం అవసరమైన విద్యుత్ సామాగ్రి ఇందులోననే భద్రపరచుకోవడం ఇబ్బంది కరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు సబ్ స్టేషన్ గోడలు కూలిపోయిన పరిస్థితి మనకు కనిపిస్తోంది. కూలిపోతున్న గదుల స్థానంలో నూతన భవనం నిర్మించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇదిలా ఉండగా సబ్ స్టేషన్ ఉన్న ప్రదేశం ఇండస్ట్రియల్ ఏరియా కావడంతో పక్కనే పరిశ్రమ ఏర్పాటు కోసం ప్రభుత్వం మరొకరికి స్థలం కేటాయించడం జరిగింది. ఆ సమీప స్థలంలోనే కొంత భాగం విద్యుత్ శాఖ వారు భవన నిర్మాణానికి సదరు వ్యక్తి కేటాయించాడు. కానీ తీరా గదుల నిర్మాణం చేపట్టిన వెంటనే అడ్డుకోవడం జరిగింది. ఇది నా స్థలమని ఇక్కడ నిర్మాణం చేయవద్దని అడ్డుకున్నట్టు సమాచారం. ఇప్పుడు అధికారులు తల పట్టుకున్నారు. ఇప్పటికే ఉన్న సబ్ స్టేషన్ పాత గది అస్తవ్యస్తంగా తయారయింది. స్టేషన్ గది గోడలు కూలిపోతున్నాయి. మళ్లీ వర్షాకాలం రావడంతో రూమ్ కు ప్రమాదం పొంచి ఉంది. దీంతో విధులు నిర్వహించే సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పక్కా భవనం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం అధ్వాన స్థితిలో ఉన్న గదికి కిటికీలు తలుపులు సక్రమంగా లేకపోవడంతో వర్షాకాలంలో కురిసిన వర్షపు నీరు వరదలా వచ్చి గదిలోకి చేరుతుందని కారణంగా విష సర్పాలు రాత్రులు లోనికి రావడంతో భయాందోళన చెందుతున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిటికీలు సక్రమంగా లేకపోవడంతో చలికాలంలో చలిగాలులు సిబ్బంది తట్టుకోలేకపోతున్నారని తెలుస్తుంది. ప్రస్తుతానికి చుంచుపల్లి మండలంలో విద్యుత్ సరఫరా చేస్తున్న పెద్ద సబ్ స్టేషన్ గా అధికారులు చెబుతున్నారు. ఇటీవల ఈ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ వినియోగదారుల నుండి పూర్తి స్థాయిలో బకాలు చెల్లింపులు చేసినందుకుగాను అధికారులు ఉత్తమ అవార్డులు కూడా అందుకున్నారు. ఇలాంటి సబ్ స్టేషన్ ప్రస్తుత పరిస్థితి అద్వారంగా మారింది. కాగా ఇక్కడ నిల్వ ఉంచిన పలు విలువైన విద్యుత్ సామాగ్రిని దొంగలు దొంగిలిస్తున్న పరిస్థితి ఇక్కడ ఉందని స్థానిక ప్రజలు అంటున్నారు. ఎప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఇండస్ట్రియల్ ఏరియాలోని సబ్ స్టేషన్‌ను పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పక తప్పదు.







# 5 వేలు కాదు 19 వేల పోలీస్ ఉద్యోగాలూ భర్తీ చేయాల్సిందే

**హైదరాబాద్ :**రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వంచిస్తోందని బీఆర్ఎస్ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పోలీస్ నియామకాలను కేవలం 5,000 పోస్టులకే పరిమితం చేయాలని చూడటం నిరుద్యోగులకు చేసే ద్రోహమేనని మండి పడ్డారు. పోలీస్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న పలువురు నిరుద్యోగ అభ్యర్థులు గురువారం హైదరాబాద్‌లో హరీశ్ రావును కలిసి, ప్రభుత్వ నియామక ప్రక్రియల్లో తమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. అభ్యర్థుల ఆవేదనను విన్న అనంతరం.. నిరుద్యోగుల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ఎండగట్టారు.రెండేళ్లయినా హామీలు శూన్యం..! కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఏటా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆర్భాటంగా హామీ ఇచ్చిందని హరీశ్ రావు గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా.. కనీసం 20,000 ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 19,000 పోలీస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని స్వయంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)



ప్రకటించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అన్ని ఖాళీలు ఉంచుకుని, కేవలం 5,000 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వాలనుకోవడం నిరుద్యోగులను నట్టేట ముంచడమేనన్నారు. కేవలం 5 వేల పోస్టులకే పరిమితం చేస్తే.. అందులో దాదాపు 2,000 పోస్టులు హైదరాబాద్ ప్రాంతానికే కేటాయించాల్సి వస్తుం దని, మిగిలిన పోస్టులకు రిజర్వేషన్లు వర్తింపజేస్తే గ్రామీణ జిల్లాల్లోని వివిధ కేటగిరీల అభ్యర్థులకు అసలు అవకాశాలే దక్కవని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే అన్ని ఖాళీలను కలుపుతూ ఒకే ఒక మెగా నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వయోపరిమితి నిబంధనలపై తీవ్ర అభ్యంతరం..!గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు కల్పించిన వయోపరిమితి సడలింపులను ప్రస్తుత ప్రభుత్వం కుదించడాన్ని హరీశ్ రావు తప్పుపట్టారు. గతంలో ఉన్నట్లే కానిస్టేబుల్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితిని 36 ఏళ్లుగా, సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) పోస్టులకు 38 ఏళ్లుగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దీనితో పాటు పోలీస్ శారీరక దారుఢ్య పరీక్షల నిబంధనల్లో కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన మార్పులను ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. బీఆర్ఎస్ పాలనలో అభ్యర్థులు మొత్తం ఐదు ఈవెంట్లలో కనీసం మూడింటిలో క్వాలిఫై అయితే సరిపోయేదని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత నిబంధనల ప్రకారం.. లాంగ్ జంప్, షాట్‌పుట్ ప్రమాణాలను విపరీతంగా పెంచడమే కాకుండా, నిర్ణయించిన మూడు ఈవెంట్లలోనూ అభ్యర్థులు తప్పనిసరిగా క్వాలిఫై అవ్వాలనే కఠినమైన రూల్ పెట్టారని మండిపడ్డారు. ఈ అన్యాయమైన నిబంధనల వల్ల గ్రామీణ యువతకు ఎంపిక ప్రక్రియ మరింత భారంగా మారిందని ధ్వజమెత్తారు. ఫీజుల రద్దు హామీ ఏమైంది..?నిరుద్యోగులకు ఉద్యోగ దరఖాస్తు ఫీజులను పూర్తిగా రద్దు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాటను పూర్తిగా విస్మరించిందని హరీశ్ రావు ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక ఉపశమనం కలిగించాల్సింది పోయి, దరఖాస్తుల రూపంలో వారి నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తూ అదనపు భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, రూపాయి ఫీజు కూడా లేకుండా ఉచితంగా పోలీస్ ఉద్యోగాల దరఖాస్తులను స్వీకరించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# రికార్డు స్థాయిలో మోదీ పాలన.. దేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చడమే లక్ష్యం:

**మహబూబ్‌నగర్, జూన్ 12:** 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత్ భారత్'గా నిలపాలనే సుదూర లక్ష్యంతో ప్రధాని మోదీ ముందుకు సాగుతున్నారని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం చారిత్రాత్మక మైలురాళ్లను అధిగమిస్తూ, రికార్డు స్థాయి పాలనతో ముందుకు సాగుతోందని డీకే అరుణ కొనియాడారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే రెండు కళ్లుగా భావించి ప్రధాని మోదీ నిరంతరం శ్రమిస్తున్నారని, ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వల్లే నేడు భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఆమె స్పష్టం చేశారు. కేవలం ఆర్థిక రంగాన్నే కాకుండా, దేశ రక్షణకు పెద్ద పీట వేస్తూ ఉగ్రవాదుల పట్ల కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని డీకే అరుణ పేర్కొన్నారు.ప్రధాని మోదీ హయాంలో అమలవుతున్న విప్లవాత్మక సంక్షేమ పథకాలు, చారిత్రాత్మక నిర్ణయాలను ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. స్వచ్ఛ భారత్, జన్ ధన్ యోజన, జీఎస్టీ అమలు, త్రిపుల్ తలాక్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత



నిర్ణయాలతో దేశ ముఖచిత్రమే మారిపోయిందన్నారు. మహిళా సాధికారతకు కేంద్రం కట్టుబడి ఉందన్న ఆమె.. 2030 నాటికి దేశంలో 3 కోట్ల మంది మహిళలను 'లఖ్‌పతి, కరోడ్‌పతి దీదీలు'గా మార్చడమే లక్ష్యంగా ప్రధాని విజన్‌తో పనిచేస్తున్నారని తెలిపారు. పీఎం కిసాన్, సుకన్య సమృద్ధి వంటి పథకాలు ప్రజల్లో ఎంతో భరోసానిచ్చాయని, ముఖ్యంగా రైతులకు ఎరువుల రూపంలో ఎకరానికి రూ.20 వేల నుంచి రూ.24 వేల వరకు భారీ రాయితీ అందుతోందని ఆమె వివరించారు.

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన న్యాయవాదులు

**జోగులాంబ గద్వాల :** కోర్టు సముదాయాని ( కి అనువైన స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తూ గద్వాల బార్ అసోసియేషన్ ( న్యాయవాదులు శుక్రవారం వినూత్న నిరసన చేపట్టారు. జిల్లా కోర్టు ఆవరణ నుంచి ర్యాలీగా బయలుదేరిన న్యాయవాదులు గాంధీచౌక్‌కు చేరుకుని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చేలా చూడాలని వారు మహాత్మున్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది గట్టు సురేష్ మాట్లాడుతూ కొద్దిమంది ప్రయోజనాల కోసం లక్షలాది ప్రజల సౌకర్యాలను పణంగా పెట్టడం సమంజసం కాదన్నారు.జిల్లా కోర్టు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వాన్ని నిర్ణయం తీసుకోవాలని కోరారు.గుట్టల వద్ద కోర్టు నిర్మాణాన్ని తాము వ్యతిరేకిస్తున్నది



అభివృద్ధిని అడ్డుకోవడానికి కాదని, ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన , అందుబాటులో ఉండే స్థలం కోసం మాత్రమే తమ పోరాటమని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమం కొనసాగుతుంని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు కావాలి నరసింహులు, రాజశేఖరరెడ్డి, ఖాజా మొయినుద్దీన్, రవి ప్రకాష్ గౌడ్, నాగరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, రమేష్, శివప్రియ, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# తీర్థయాత్రల స్పెషల్ ప్యాకేజీలతో ఆర్టీసీకి ఆదాయం

**కరీంనగర్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రవేశపెట్టిన తీర్థయాత్రల స్పెషల్ ప్యాకేజీలకు ప్రయాణీకుల నుంచి ఆదరణ లభిసున్నది. కరీంనగర్ రీజియన్ వ్యాప్తంగా ఆర్టీసీలో 11 డిపోలు ఉన్నాయి. జూన్ 27, 2025 నుంచి తీర్థయాత్రల ప్యాకేజీలు ప్రారంభించారు. ఈ నెల 7 వరకు రీజియన్ వ్యాప్తంగా 406 బస్సులను నడిపించి 1,35,76,680 రూపాయల ఆదాయం సమకూరింది.రీజియన్ వ్యాప్తంగా ప్యాకేజీలుకరీంనగర్ రీజియన్ వ్యాప్తంగా అన్ని డిపోల నుంచి వివిధ ప్రాంతాలకు తీర్థయాత్రలు, విహార యాత్రల ప్యాకేజీలు నిర్వహించారు. కరీంనగర్ రీజి యన్‌లోని 11 డిపోల నుంచి అరుణాచలం, యాదగిరిగుట్ట, జరాసం ఘం, బీదర్, విశాఖపట్నం, గోవా, అన్నవరం, గానుగాపూర్, ఏడుపాయలు, అయోధ్య,కరీంనగర్ రీజియన్ వ్యాప్తంగా గోదావరిఖని డిపో 55 బస్సులను నడిపించి 18,51,987 రూపాయలు, హుస్నాబాద్ డిపో




23 బస్సులను నడిపించి 7,35, 742, హుజూరాబాద్ డిపో 26 బస్సులను నడిపించి 8,05,045, జగిత్యాల డిపో23 బస్సులతో 7,42,887 రూపాయలు ఆర్జించాయి. కరీంనగర్-1 డిపో 48 బస్సులతో 19,03, 810, కరీంనగర్-2 డిపో 59 బస్సులతో 20,44,964, కోరుట్ల డిపో 57 బస్సులతో 17,08,535, మంథని డిపో 29 బస్సులతో 8,75,191 మెట్‌పల్లి డిపో 28 బస్సులతో 10,45,638, సిరిసిల్ల డిపో 30 బ స్సులతో 9,62,088, వేములవాడ డిపో 28 బస్సు లతో 9,00, 793 రూపాయాల ఆదాయం సమకూర్చుకున్నది.ప్రయాణికుల ఇష్టాన్ని బట్టి బస్సులుతెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో తీర్థయాత్రల ప్యాకేజీలో భాగంగా ప్రయాణికుల ఇష్టాన్ని బట్టి వివిధ ప్రతీర్థయాత్రల ప్యాకేజీలో భాగంగా ప్రయాణికుల ాంతలకు ఆర్టీసీ అధికారులు బస్సులను కేటాయిస్తున్నారు. కమ్యూనిటీలు, కాలనీల వాసులు తాము అనుకున్న ప్రదేశానికి తీర్థయాత్రలతోపాటు, పర్యాటక కేంద్రాలకు వెళ్లాలనుకుంటే ఆర్టీసీ అధికారులను సంప్రదిస్తే ప్యాకేజీ రేట్లను బట్టి బస్సులను కేటాయిస్తామని అధికారులు తెలిపారు.తీర్థయాత్రల ప్యాకేజీని వినియోగించుకోవాలిఆర్టీసీ రీజినల్ మేనేజర్ బి రాజుతెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తీర్థయాత్రల ప్యాకేజీలను ప్రయాణికులు వినియోగించుకోవాలి. తీర్థయాత్రల ప్యాకేజీలకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుంది. ప్రయాణికులు కోరిన విధంగా పుణ్యక్షేత్రాలతోపాటు, పర్యాటక కేంద్రాలకు బస్సులను కేటాయిస్తాము.

# బేబి ఆర్యాన్ష్‌కు అరుదైన వ్యాధి.. రూ.1.5 కోట్ల ఇంజెక్షన్ కోసం సీఎం రేవంత్ హామీ

**హైదరాబాద్ :**కొన్ని అరుదైన వ్యాధులకు చికిత్స చేయాలంటే.. చాలా డబ్బులు ఖర్చు అవుతాయి. సామాన్య ప్రజలు ఈ ట్రీట్‌మెంట్ ఖర్చులు భరించలేక.. మీడియా, సోషల్ మీడియా ద్వారా దాతల సహాయం కోసం అర్థిస్తూ ఉంటారు. ఇక చిన్న పిల్లల్లో చాలా అరుదైన వ్యాధులు వస్తున్నాయి. ఇక స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ) అనే అరుదైన వ్యాధితో బాధపడే చిన్నారులు.. వారికి సహాయం చేయాలంటూ సోషల్ మీడియాలో వచ్చే పోస్ట్‌లను ఇప్పటికే చాలా చూశాం. తాజాగా ఆర్యాన్ష్ అనే ఏడాది వయసు ఉన్న బాలుడు ఎస్ఎంఏ స్టేజ్ 2 వ్యాధితో బాధపడుతున్నాడు. అతడికి సహాయం చేసేందుకు పలువురు దాతలు ముందుకు రాగా.. అత్యవసరంగా డబ్బులు అవసరం అయ్యాయి. దీంతో సోషల్ మీడియాలో చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. బిగ్‌బాస్ ఫేమ్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ఆదిరెడ్డి.. ఈ వ్యవహారానికి సంబంధించి ఎక్స్‌లో సుదీర్ఘ పోస్ట్ చేయగా.. దానికి సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. బేబీ ఆర్యాన్ష్‌కు అత్యుత్తమ వైద్యం అందేలా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. సీఎంఆర్ఎఫ్ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న సీఎంఓ అధికారి వెంటనే ఆ చిన్నారి




తల్లిదండ్రులను సంప్రదిస్తారని పేర్కొన్నారు. ఆర్యాన్ష్ పూర్తిగా కోలుకోవాలని, ఆరోగ్యంగా, ఆనందంగా, దీర్ఘాయుష్షుతో జీవించాలని అందరం ప్రార్థిద్దామని.. అతనికి మంచి భవిష్యత్తు కలగాలని ఆకాంక్షిస్తున్నామని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.అంతకుముందు బిగ్‌బాస్ ఆదిరెడ్డి.. సమయం మించిపోతోంది సర్.. దయచేసి ఆదుకోండి అని ట్వీట్ చేశారు. గ్రామస్థాయి రాజకీయాల నుంచి ప్రయాణం ప్రారంభించి.. జెడ్పీటీసీ సభ్యుడి స్థాయి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎదిగిన సీఎం రేవంత్ రెడ్డికి.. ఒక కుటుంబం చికిత్స ఖర్చులు భరించలేక ప్రాణాపాయ పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు కలిగే బాధ ఏమిటో మీకన్నా బాగా ఇంకెవరూ అర్థం చేసుకోలేరని పేర్కొన్నారు. ఏడాది వయసు ఉన్న చిన్నారి ఆర్యాన్ష్ పడుతున్న బాధను సీఎం దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఆర్యాన్ష్ ఎస్ఎంఏ టైప్-2 అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడని.. అతని ప్రాణాలను కాపాడాలంటే రూ.1.5 కోట్ల విలువైన ప్రత్యేక ఇంజెక్షన్ అవసరమని ఆదిరెడ్డి తెలిపారు. ఆర్యాన్ష్ తల్లిదండ్రులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ నవీన్ రామ్‌సింగ్ సహాయంతో ప్రజల నుంచి విరాళాలు సేకరించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నా రని.. ఇంటింటికీ వెళ్లి, పలువురు ఇన్‌ఫ్లుయెన్సర్లను కలుసుకుని తమ బిడ్డ ప్రాణాలు కాపాడాలని వేడుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు దాతల సహకారంతో సుమారు రూ.75 లక్షలు సమకూరాయని.. కానీ ఇంకో రూ.75 లక్షలు అత్యవసరంగా అవసరం ఉందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎంఆర్ఎఫ్ లేదా ఇతర ప్రభుత్వ సహాయ పథకాల ద్వారా మద్దతు అందిస్తే ఆ చిన్నారికి మరో జీవితం ప్రసాదించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ ఇంజెక్షన్ కోసం జూన్ 20వ తేదీలోపు స్లాట్ బుక్ చేయాల్సి ఉందని.. అలాగే జూలై నెలాఖరులోపు చికిత్స పూర్తి చేయాలని.. అందువల్ల సమయం చాలా తక్కువగా ఉందని తెలిపారు. అదే సమయంలో తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూడా ఈ అంశాన్ని పరిశీలించి చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు సహాయం చేయాలని వినమ్రంగా కోరుతున్నట్లు విజ్ఞప్తి చేశారు. ఆర్యా న్ష్‌ను మన సొంత బిడ్డగా భావించి అతని ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని కోరారు.

# ఉద్యోగులను తక్కువ చేసి చూస్తే ఊరుకోం




**హైదరాబాద్ :** ప్రభుత్వ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఉద్యోగులకు తక్కువ చేసి చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి .దేవీప్రసాద్, టీఎన్జీవో అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ మొండి వైఖరి వల్ల తెలంగాణలో 10 నుంచి 15 లక్షల కుటుంబాల ఉద్యోగులు , పెన్షన్ దారులు ఆందోళనలో ఉన్నారని ఆరోపించారు. హెల్త్ కార్డ్స్ ఇవ్వకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర యేండ్లలో ఇంతవరకు ఉద్యోగులకు, పెన్షన్ దారులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వలేదని ఆరోపించారు.కాంట్రాక్టు ఉద్యోగులకు సకాలంలో జీతాలు రావడం లేదని అన్నారు.హెల్త్ కార్డ్స్ ఇష్యూపై కమిటీ వేశారే తప్పా హెల్త్ కార్డ్స్ మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు.కమిటీ ముఖ్యమంత్రి మాట వినడం లేదా? ముఖ్యమంత్రి మాట కమిటీ వినడం లేదా అర్థం కావడం లేదని విమర్శించారు. పీఆర్సీ 6 నెలల్లో క్లియర్ చేస్తామని చెప్పి ఇంతవరకు ఆ ఊసే లేదని అన్నారు.బీఆర్ఎస్ హయంలో ఉద్యోగులను కాపాడుకున్నామని వెల్లడించారు.ఒక్కో ఉద్యోగి నుంచి నెలకు 2 వేల నుంచి 3 వేల వరకు డబ్బులు కట్ అవుతున్నాయి. ఉద్యోగి జీతం నుంచి డబ్బులు కట్ చేయమని ఈ ప్రభుత్వానికి చెప్పింది ఎవరని ప్రశ్నించారు. ఉద్యోగులను తక్కువ చేసి చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆరోగ్యం విషయంలో ఉద్యోగులు చనిపోతే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.జూన్ 1 నుంచి హెల్త్ కార్డ్స్ ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. దేవి ప్రసాద్ అన్నారు.ఉద్యోగి సమ్మతి లేకుండా జీతం కట్ చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వినిపిం చుకోవడం లేదని తెలిపారు. కేసీఆర్ పరిపా లనలో అంగన్‌వాడీ వర్కర్స్ కు ఏ రాష్ట్రంలో లేని విధంగా జీతాలు ఇచ్చారని గుర్తు చేశారు.

# నిమ్స్‌లో నిర్మాణంలో భవనం వద్ద బాలికపై లైంగికదాడికి యత్నం


**ఖైరతాబాద్, జూన్ 12 :?** నూతనంగా నిర్మాణంలో ఉన్న భవనంలో ఓ వ్యక్తి బాలికపై లైంగిక దాడికి యత్నించాడు. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నిమ్స్ దవాఖాన ప్రాంగణంలో నూతన భవనాల నిర్మాణం జరుగుతుంది. అదే సైటులో ఓ కుటుంబం నిర్మాణ పనులు చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. తల్లిదండ్రులు లేని సమయంలో ఓ వ్యక్తి బాలిక ఒంటరిగా ఉండడాన్ని గమనించి వారు ఉంటున్న గదిలోకి తీసుకెళ్లి తలుపులు వేసుకున్నాడు.ఆ చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు లైంగికదాడికి యత్నించాడు. దీంతో బిగ్గరగా కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు వచ్చి తలుపులు కొట్టగా వెంటనే తెరిచి అక్కడ నుంచి



పరారయ్యాడు. లైంగికదాడికి యత్నించిన వ్యక్తి శంభు బండారిగా ప్రాథమిక విచారణలో గుర్తించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 'గ్రామాల్లో ఈ ఇబ్బందులు తగ్గినట్టే' ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కామన్ సర్వీస్ సెంటర్స్

**హైదరాబాద్ :**స్కూల్, కాలేజీలు చదువుకునే విద్యార్థులకు ఆధార్‌లో మార్పులు చేర్పులు చేయడానికి మం డల కేంద్రంలోని మీ సేవకు వెళ్లవలసి ఉంటు ంది. పాన్, పాస్‌పోర్ట్, ఫాస్టాగ్, జీఎస్టీ, లేబర్ రిజిస్ట్రేషన్ కోసం పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థి తి. అయితే ఆన్‌లైన్‌లో లేదంటే మీ సేవ కేంద్రా ల మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వస్తుంది. ఇలా ఒక్కో సేవ కోసం ఒక్కో కార్యాలయానికి వెళ్లా ల్సిన పరిస్థితి ఉంటే ఊహించడానికే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది కదా! విద్యార్థులకు, వయోవృద్ధులకు ఏదైనా అత్యవసరంగా కావాల్సి వస్తే మరి ఎక్కడికెళ్లాలి ఏం చేయాలి అందుకోసం గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా అందించడం కోసం ప్రభుత్వం ఒక కొత్త



నిర్ణయం తీసుకుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోనే సకల సేవలు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్రం ఆదేశాల మేరకు వీటిలో కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్‌సీ) ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర సహకారశాఖ ద్వారా సన్నాహాలు చేపట్టింది. దేశవ్యాప్తంగా రైతులందరికి వ్యవసాయపరమైన సేవలు అందించేందుకు ప్రాథమిక సహకార సంఘాలు ఏర్పాటయ్యాయి. ప్రస్తుతం ఈ సంఘాల్లో రుణాలు, విత్తనాలు, ఎరువుల పంపిణీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. వీటితో పాటుగా డిజిటల్ భారత్ పథకంలో భాగంగా గ్రామీణులకు అవసరమైన సామాజిక, సంక్షేమ పథకాలు, విద్యా కోర్సులు, ఆర్థిక, ఆరోగ్య, డిజిటల్ అక్షరాస్యత సేవలను ఆన్?లైన్?లో అందించడం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించడానికి పీఎస్‌సీలుగా మార్చాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. అందుకోసం కేంద్ర సహకార శాఖ, కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ, ఎలక్ట్రానిక్ పరిపాలన, జాతీయ వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు(నాబార్డు)లతో ఒప్పందం కుదుర్చుకుంది.ఈ ఏడాది పూర్తయ్యేలోపు అన్నింట్లో సీఎస్‌సీలు : రాష్ట్రంలో పీఏసీఎస్‌లు మొత్తం 908 ఉన్నాయి. మొదటి దశలో ఆగస్టు 15 లోగా 562 సంఘాల్లో సేవలు ప్రారంభించాలని నిర్ణయించారు. 15 కేంద్రాల్లో ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. లైసెన్స్?తో పాటుగా అన్ని రకాల అనుమతులు జారీ చేయడం వల్ల ఐటీశాఖ సహకారంతో ఆన్‌లైన్ సేవలు అనుసంధానించారు. ఈ సంవత్సరం పూర్తయ్యేసరికి అన్నింట్లో సీఎస్?సీలు అందుబాటులోకి రానున్నాయి.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.

# రాయలసీమలో రత్నాలు పండేలా చేసిన వ్యక్తి సీబీఎన్:



**తిరుపతి, జూన్ 12:** కూటమి పాలనలో జేసీబీలు, దాడులు, హత్యలు, బూతులు లేవని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ నమ్మకం, సంక్షేమంపై తిరుపతి దామినీడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లొద్దని నాటి సీఎంను హెచ్చరించామని.. దేవుడితో పెట్టుకుంటే పరిస్థితి ఏంటో ఇవాళ అనుభవిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాయలసీమ అంటే ఎన్టీఆర్‌కు చాలా ప్రేమ అని తెలిపారు. నాడు కరువు వస్తే జోలె పట్టుకుని సీమ ప్రజలను ఆదుకున్నారని ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేశారు.రాయలసీమను రాయల్ సీమగా మార్చామని మంత్రి చెప్పారు. రాయలసీమలో రత్నాలు పండేలా చేసిన వ్యక్తి సీబీఎన్ అని కొనియాడారు. గొడ్డలి పార్టీ అరాచక పాలన చూశామన్నారు. టీడీపీ జెండా లేకుండా చేస్తామని నాడు వైసీపీ నేతలు ప్రగల్భాలు పలికారని.. ప్రజలే వైసీపీ జెండా పీకేసి టీమ్ 11 తీర్పు ఇచ్చారని సెటైర్ విసిరారు. వైసీపీ అరాచకాలు చూస్తూ ఊరుకోమని.. రెడ్‌బుక్ దాని పని అది చేసుకుంటూపోతుందని స్పష్టం చేశారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. 'మనది గూగుల్... వాళ్లది గొడ్డలి. మనది ఫైటర్‌జెట్.. వాళ్లది ఫ్యాక్షన్. మనది కియా.. వాళ్లది కిడ్నాప్. మనది క్రెడిబిలిటీ.. వాళ్లది క్రిమినాలిటీ' అంటూ మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు.

# రెండేళ్లలో భారీగా పెట్టుబడులు సాధించాం - నీతిఆయోగ్ పాలకమండలి సమావేశంలో సీఎం చంద్రబాబు

సంస్కరణలు, సుస్థిర విధానాలు, సులభతర వాణిజ్యం, ముందుచూపుతో కూడిన ఆర్థిక అజెండా ఇవన్నీ పెట్టుబడిదారుల్లో ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసాన్ని రెట్టింపు చేశాయని సీఎం చంద్రబాబు అన్నారు. అందుకే గత రెండేళ్లలో తమ రాష్ట్రం 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించిందని స్పష్టం చేశారు. ఇవి ఏపీలో భారీ మొత్తంలో ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్ర దీర్ఘకాల ఆర్థికాభివృద్ధికి ఊతం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. గురువారం రాష్ట్రపతిభవన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన నీతిఆయోగ్ 11వ పాలకమండలి సమావేశంలో ప్రసంగించిన సీఎం వివిధ అంశాలను ప్రస్తావించారు.కేంద్ర ప్రభుత్వం, నీతిఆయోగ్‌తో కలిసి పనిచేస్తాం: నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలనలో భారతదేశం విధానపరమైన పక్షవాతం నుంచి బయటపడి అభివృద్ధి దిశలో పరుగులు తీస్తోందని అన్నారు. సరళీకృత విధానాలు, పాలనా సంస్కరణలు, సులభతర వాణిజ్య విధానాలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని చెప్పారు. ప్రపంచమంతా అనిశ్చితి నెలకొన్నా మన దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యసాధన ద్వారా ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలను అందించడానికి కేంద్ర ప్రభుత్వం, నీతి



ఆయోగ్‌తో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.ఏఐ సహకారంతో విశ్లేషించి మెరుగైన సేవలు: ఏపీలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి సీఎం ప్రస్తావించారు. మానవ వనరుల అభివృద్ధి, పేదరిక నిర్మూలన, ఉన్నత శ్రేణి ఉద్యోగాల కల్పన, సామాజిక మౌలిక వసతుల బలోపేతం, నీరు, ఇంధన భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. సాంకేతికత, పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ ద్వారా వాతావరణం, పంటల స్థితిగతులు, భూగర్భ జలాల వంటి 41 రకాల సమాచారాన్ని రియల్‌టైమ్‌లో సేకరించి, ఏఐ సహకారంతో విశ్లేషించి మెరుగైన సేవలందిస్తున్నట్లు తెలిపారు. మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ యాప్ ద్వారా ప్రభుత్వ సేవలను ఇంటి వద్దనే అందిస్తున్నామన్నారు. రాష్ట్రాలు మౌలిక వసతులపై దృష్టి సారించాలన్న ఆయన రెగ్యులేటరీ వ్యవస్థలు స్థిరంగా ఉండాలన్నారు. లాజిస్టిక్స్ మెరుగుపరుచుకోవాలని సూచించారు. పెట్టుబడులను ఆకర్షించడానికి కేవలం ప్రోత్సాహకాల ఆధారిత పోటీపై ఆధారపడకుండా అనుమతులను వేగంగా ఇవ్వాలన్నారు.వైద్య రంగంలో కొత్తగా సంజీవని ప్రాజెక్టు ప్రారంభం: గృహనిర్మాణం, పారిశుద్ధ్యం, సురక్షిత కుళాయినీరు, వంట గ్యాస్, విద్యుత్తు, డిజిటల్ కనెక్టివిటీ, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ లాంటి ఏడు సౌకర్యాలను ప్రజలందరికీ అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొందని సీఎం చంద్రబాబు అన్నారు. సామాన్యుడి జీవన ప్రమాణాలు మెరుగుపరిచి సమ్మిళిత అభివృద్ధి సాధించడానికి ఈ ఏడు సేవలు అత్యంత ముఖ్యంగా పేర్కొన్నారు. సమాజంలో 10శాతం మంది సంపన్నులు, అట్టడుగున ఉన్న 20శాతం కుటుంబాలను దత్తత తీసుకొని వారిని అన్ని విధాలా పైకి తీసుకొచ్చే పీ4 విధానాన్ని ఏపీలో అమలు చేస్తున్నట్లు చెప్పారు. వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా సంజీవని ప్రాజెక్టు ప్రారంభించిందన్నారు. వ్యాధులను ముందుగానే పసిగట్టి, నివారణకు అవసరమైన వైద్యసౌకర్యాలు అందించేందుకు వీలుగా డిజిటల్ వ్యవస్థను తీసుకొచ్చామన్నారు. భవిష్యత్తులో మానవ వనరుల కొరత: యోగా, ధ్యానం లాంటి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తు అవసరాల కోసం నాణ్యమైన మానవ వనరులను సిద్ధం చేయడానికి విద్యారంగంలో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఏఐ ఆధారిత అభ్యసన విధానాలు ప్రారంభించామన్నారు. ఉన్నత విదవిద్యుత్తు, డిజిటల్ కనెక్టివిటీ, ప్రత్యక్ష ప్రయోజన ౖతో పారిశ్రామిక రంగాన్ని అనుసంధానం చేసి ఉద్యోగాలకు అనువైన కోర్సులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ లాంటి అధునాతన రంగాల్లో నైపుణ్య శిక్షణ కోర్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సంతాన సాఫల్య నిష్పత్తి 1.5 లోపునకు పడిపోయిందన్న సీఎం భవిష్యత్తులో ఏర్పడే మానవ వనరుల కొరత, వయోభారం ద్వారా తలెత్తే ప్రమాదాన్ని పసిగట్టి దీర్ఘకాల ఆర్థిక సుస్థిరత కోసం పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకొచ్చామన్నారు. అన్ని రాష్ట్రాలూ జనాభా సమతౌల్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు సూచించారు.

# గ్రామసభ బలపడితేనే దేశం బలపడుతుంది

**తిరుపతి:** ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలేనని జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు.. రాష్ట్ర భవిష్యత్‌కు కొత్త దిశను చూపిన చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ప్రజలు రెండేళ్ల క్రితం కేవలం అధికారాన్ని మాత్రమే కాకుండా బాధ్యతను కూడా అప్పగించారని చెప్పారు. ఆ బాధ్యతను నెరవేర్చేందుకు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు సమష్టిగా కృషి చేస్తున్నాయని తెలిపారు.చరిత్రను మార్చగలరువిశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకోవడంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమష్టి ప్రయత్నాలు ఫలించాయని పవన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజా తీర్పు ఒక తరం భవిష్యత్‌కు నమ్మకాన్ని ఇచ్చిందని, రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్, ఉపాధి అవకాశాల కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రజలు మౌనంగా ఉన్నా సరైన సమయంలో తమ తీర్పుతో చరిత్రను మార్చగలరని 2024




ఎన్నికలు మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. అహంకారం, విధ్వంసక రాజకీయాలపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమే 2024 ఎన్నికల ఫలితమని పవన్ అభిప్రాయపడ్డారు. అధికారం పంచుకోవడం కోసం కాకుండా బాధ్యతను పంచుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.సమస్యల పరిష్కారం స్థానికంగానే..ఈ సందర్భంగానే గ్రామ స్వరాజ్యం, స్థానిక సంస్థల బలోపేతం, ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన పార్టీ కేవలం 21 సీట్లకే పరిమితమైందంటూ విమర్శలు చేశారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ రోజు తాము చేసిన రాజకీయ త్యాగమే కూటమి విజయానికి పునాది అయిందని అన్నారు. గ్రామమే దేశ అభివృద్ధికి కేంద్ర బిందువని పేర్కొన్న పవన్.. పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరి భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలు గ్రామ పంచాయతీల స్థాయిలోనే జరగాలని అన్నారు. గ్రామంలో పరిష్కరించాల్సిన సమస్యలు మండల, జిల్లా లేదా ఎమ్మెల్యే స్థాయికి వెళ్లకుండా స్థానికంగానే పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రస్తుతం ప్రతి చిన్న సమస్య కూడా ఎమ్మెల్యేల వద్దకు వెళ్తోందని, రాష్ట్రంలో ఉన్న వందలాది స్థానిక ప్రజాప్రతినిధుల అధికారాలను బలహీనపరిచి, మొత్తం వ్యవస్థను ఎమ్మెల్యేల చుట్టూ కేంద్రీకరించడం సరికాదన్నారు. వ్యవస్థలు బలహీనపడితే కులాలు, ప్రాంతీయ భావాలు బలపడతాయని హెచ్చరించారు. జాతీయ అభివృద్ధి దిశగా ఆలోచించాలితెలుగు రాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందాలంటే కుల, ప్రాంతీయ పరిమితులను దాటి జాతీయ అభివృద్ధి దిశగా ఆలోచించాలని సూచించారు. గ్రామాలకు నిర్ణయాధికారం, బాధ్యతలు పూర్తిస్థాయిలో చేరాయా అనే అంశంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించినప్పుడు బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయడానికి, జాతీయ పండుగలు నిర్వహించడానికి కూడా నిధులు లేవని అధికారులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితిని 'బ్రోకెన్ గవర్నెన్స్'గా అభివర్ణించారు.గ్రామపంచాయతీలే విశ్వవిద్యా లయాలు గ్రామాల్లో రోడ్లు ఎక్కడ వేయాలి? ఎవరికీ ఇళ్లు అవసరం వంటి నిర్ణయాలు కార్యాలయాల్లో కాకుండా ప్రజల మధ్య గ్రామసభల్లో తీసుకోవాలని పవన్ పేర్కొన్నారు. గ్రామసభలు బలపడితే సర్పంచ్‌లు బలపడతారని, అప్పుడు ఎమ్మెల్యేలు స్థానిక సమస్యల కంటే యువత భవిష్యత్తు, పరిశ్రమలు, అభివృద్ధి వంటి పెద్ద అంశాలపై దృష్టి సారించగలరని అన్నారు. ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీలే అతిపెద్ద విశ్వవిద్యాలయాలని పేర్కొన్న ఆయన, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజకీయ ప్రస్థానం కూడా గ్రామస్థాయి నుంచే ప్రారంభమైందని గుర్తు చేశారు. గత రెండేళ్లలో రాజకీయ స్థిరత్వం సాధించడంతో పాటు గ్రామాల వరకు ప్రజాస్వామ్యాన్ని తీసుకెళ్లామని చెప్పారు

# వెన్నుపోటుకు రెండేళ్లు ఏపీలో వైసీపీ ఆధ్వర్యంలో నిరసనలు




**అమరావతి :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న సందర్భంగా వైసీపీ( ) నాయకులు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్( ) ఆదేశాల మేరకు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాలను నిర్వహించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వెన్నుపోటుకు గురిచేసిందని ఆరోపిస్తూ నగిరిలో మాజీ మంత్రి రోజా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను చంద్రబాబు పూర్తిగా గాలికొదిలేశారని విమర్శించారు. ఒకప్పుడు ప్యాకేజీ స్టార్‌గా ఉన్న పవన్ కల్యాణ్ నేడు క్యాబేజీ స్టార్‌గా మారిపోయారని అన్నారు. సుగాలి ప్రీతి కేసులో న్యాయం చేస్తానని ప్రకటించి ఇంతవరకు న్యాయం చేయలేదని విమర్శించారు. మహిళలకు అండగా ఉంటామని చెప్పిన ప్రభుత్వం చివరకు వెన్నుపోటు పొడిచిందని వ్యాఖ్యానించారు.నంద్యాల జిల్లా డోన్‌లో నిర్వహించిన నిరసనలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇప్పటికైనా కూటమి సర్కార్ కళ్లు తెరవక పోతే రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పెద్దారెడ్డి ఇంటి వద్ద ఆందోళనకు జేసీ ప్రభాకర్ సిద్ధం.. అడ్డుకున్న పోలీసులు

**అనంతపురం, జూన్ 12:** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అనుచిత వ్యాఖ్యలపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దారెడ్డి ఇంటి ఎదుట ఆందోళనకు జేసీ సిద్ధమయ్యారు. అనుచరులతో కలిసి వెళ్తున్న మున్సిపల్ చైర్మన్‌ను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అనుచరులతో కలిసి రోడ్డుపై బైఠాయించి జేసీ నిరసనకు దిగారు. ఫ్యాక్షన్ చేస్తానంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రికి రానిచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పెద్దారెడ్డికి పోలీసులు భద్రత కల్పించడంపై ఆయన మండిపడ్డారు. పెద్దారెడ్డిపై ఫిర్యాదు చేసేందుకు పట్టణ పోలీస్ స్టేషన్‌కు అనుచరులతో కలిసి జేసీ ప్రభాకర్ రెడ్డి వెళ్లారు.తాడిపత్రిలో టీడీపీ, వైసీపీ ఆందోళనలతో ఉద్రిక్త పరిస్థితులు నెల కొన్నాయి. వైసీపీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపుమేరకు కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన కార్యక్రమాన్ని మొదటగా



పోలీసులు అడ్డుకున్నారు. పెద్దారెడ్డిని అరెస్ట్ చేసి అనంతపురంకు తరలించారు. ఈ క్రమంలో పోలీసులకు, వైసీపీ శ్రేణులకు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో అక్కడ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ సమయంలో జేసీ ప్రభాకర్ రెడ్డిని ఉద్దేశించి పెద్దా రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై జేసీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వెంటనే పెద్దారెడ్డిపై కేసు నమోదు చేయాలంటూ జేసీ ఆందోళనకు దిగారు.

# భారత రాజకీయాల్లో చంద్రబాబు సూపర్ స్టార్

**విజయవాడ:** సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా టీడీపీ నేతలు వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో వన్‌టౌన్ చైనా వాల్ నుంచి ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ ఆలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం దుర్గగుడి ఘాట్ రోడ్డులోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి సారె సమర్పించి రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.విజయవంతంగా రెండేళుఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకుందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేలా శక్తిని ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.గత వైసీపీ



ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను ప్రజలు ప్రత్యక్షంగా చూశారని, అందుకే ఆ పార్టీని ఘోరంగా ఓడించారని బుద్దా వెంకన్న విమర్శించారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధి దెబ్బతింటుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజలు కూటమికి 164 అసెంబ్లీ స్థానాలు ఇచ్చారని గుర్తుచేశారు.తప్పుడు ప్రచారంఅమరావతి, విజయవాడ ప్రాంతాలు వరదలు వస్తే పూర్తిగా మునిగిపోతాయని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బుద్దా వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తులను ఎవ్వరూ అడ్డుకోలేరని, వరదలను కూడా రాజకీయాలకు వాడుకోవడం సరికాద న్నారు. ఇటీవల భారీ వర్షాలకు హైదరాబాద్‌లో కూడా నీటిమునిగిన పరిస్థితులు కనిపించాయని పేర్కొన్నారు. 76 ఏళ్ల వయసులోనూ ..చంద్రబా బు నాయుడు 76 ఏళ్ల వయసులోనూ రోజుకు 20 గంటల పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతున్నారని కొనియాడారు. భారత రాజకీయాల్లో చంద్రబాబు ఒక సూపర్ స్టార్ అని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన వైసీపీ నేతలు అసెంబ్లీకి వెళ్లకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ రాష్ట్రాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని అమ్మవారిని కోరుకున్నామని బుద్దా వెంకన్న తెలిపారు.

# కేతిరెడ్డి పెద్దారెడ్డి అరెస్ట్... తాడిపత్రిలో ఉద్రిక్తం

**అనంతపురం, జూన్ 12:** జిల్లాలోని తాడపత్రిలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాడిపత్రిలో వైసీపీ తలపెట్టిన 'వెన్నుపోటు రెండేళ్లు' కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమానికి వెళ్లేందుకు యత్నించిన పెద్దారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసులు, పెద్దారెడ్డికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రెచ్చిపోయిన వైసీపీ శ్రేణులు పోలీసులపైకి దూసుకెళ్లారు. శాంతిభద్రతల దృష్ట్యా పెద్దారెడ్డిని అదుపులోకి తీసుకుని అనంతపురం తరలించారు.వైసీపీ అధిష్ఠానం



పిలుపు మేరకు 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రకటించారు. అందులో భాగంగా వైసీపీ శ్రేణులు తాడిపత్రికి రావాలని పిలుపునిచ్చారు. మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలన్నింటినీ నెరవేర్చడంతో బైక్ ర్యాలీ చేపడుతున్నట్లు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు. పెద్దఎత్తున కార్యక్రమానికి రావాల్సిందిగా పిలుపునిచ్చారు. దీంతో వైసీపీ, టీడీపీ పోటాపోటీగా కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో తాడిపత్రిలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లే ప్రమాదం ఉండటంతో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముందుస్తుగా పోలీసుల అనుమతి తీసుకోకుండా 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమాన్ని చేపడుతుండటంతో పాటు శాంతిభద్రతలకు భంగం వాటిల్లే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నారంటూ పెద్దారెడ్డిని పోలీసులు ముందుగా గృహనిర్బంధం చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఎట్టిపరిస్థితుల్లోనూ కార్యక్రమాన్ని చేసి తీరుతామని మాజీ ఎమ్మెల్యే ప్రకటించారు. దీంతో కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాడిపత్రిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# 7 రోజులుగా అడవిలో కానరాని చిన్నారి జ్ఞానేశ్వరి జాడ.

**కాకినాడ జిల్లా** తునిలో కలకలం రేపిన రెండేళ్ల చిన్నారి జ్ఞానేశ్వరి(జాను) అదృశ్యం కేసు రోజురోజుకూ మిస్టరీగా మారుతోంది. పాప కనిపించకుండా పోయి ఏడు రోజులు గడిచినా ఇప్పటికీ ఎలాంటి స్పష్టమైన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబసభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఈ కేసులో పెంపుడు కుక్క కీలకంగా మారింది. ఆ శునకానికి జీపీఎస్ ట్రాకర్ అమర్చడం ద్వారా పాప ఆచూకీని కనిపెట్టాలని అనుకుంటున్నారు.కాకినాడ జిల్లా తుని మండలం దొండవాక పంచాయతీ సీహెచ్ అగ్రహారం సమీపంలోని 50 ఎకరాల పామాయిల్ తోటకు గణేశ్-భవానీ దంపతులు కాపలదారులుగా పనిచేస్తున్నారు. వాళ్ల రెండేళ్ల కుమార్తె జ్ఞానేశ్వరి గత శనివారం ఉదయం తమ పెంపుడు కుక్కతో కలిసి అడవి వైపు వెళ్లింది.ప్రాంతాన్ని గాలించారు. కానీ పాప ఆచూకీ దొరకలేదు. అయితే మంగళవారం మధ్యాహ్నం పాపతో వెళ్లిన కుక్క తిరిగొచ్చింది. కానీ చిన్నారి మాత్రం తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.